నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 6 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 6, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12




పేదలకు ఇండ్ల పట్టాలు, గృహలక్ష్మి మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

## పేదలకు వరం.. గృహలక్ష్మి పథకం..

వివరాలు 08లో..

- సొంతింటి కల సాకారమైన వారంతా కేసీఆర్‌కు అండగా నిలవాలి
- నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి ఖమ్మాన్ని సుందరంగా తీర్చిదిద్దాం
- 'గృహలక్ష్మి' మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి అజయ్‌కుమార్
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



పాలేరులో చేపలు పడుతున్న మత్స్యకారులు



## చెరువులు నిండుగా..

# చేపల పండుగ..

### జిల్లాలో రూ.4 కోట్ల విలువైన చేప పిల్లలు విడుదల

- మత్స్య సొసైటీలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- నాడు సొంతంగా కొని చెరువుల్లో పోసుకున్న మత్స్యకారులు
- సర్కారు సహకారంతో మత్స్యకార కుటుంబాల్లో ఆనందం
- 903 చెరువుల్లో 3.5 కోట్ల చేప పిల్లలు విడుదల
- మిషన్ కాకతీయతో జలకళ ను సంతరించుకున్న చెరువులు
- జిల్లాలో ఆరేళ్ల లో రెట్టింపు అయిన చేపల ఉత్పత్తులు

తెలంగాణ సిద్ధించిన తొలినాళ్ల లోనే గొలుసుకట్టు చెరువులను బాగు చేయాలని కంకణం కట్టుకున్న సీఎం కేసీఆర్.. మిషన్ కాకతీయతో వాటికో రూపం తీసుకొచ్చారు. రెండు పంటలకు నీరందించే స్థాయిలో అభివృద్ధి చేశారు. 'మత్స్యకారులు సొంతంగా కొనొద్దు.. మేమే ఉచితంగా చెరువుల్లో పిల్లలు పోస్తాం. ఎదిగిన చేపలు అమ్ముకునేందుకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం' అంటూ జిల్లాలోని చెరువుల్లో రూ.4 కోట్ల విలువైన చేప పిల్లలను వదిలారు. ఊరిలో ఏ చెరువు వద్దకు వెళ్లినా చేపలు దొరుకుతాయి.. అనే రీతిన ఉత్పత్తికి సహకరించారు. చెరువులపై ఆధారపడిన రైతులు, మత్స్యకార కుటుంబాలు, పశుపక్షాదులకు వనరులుగా మార్చి నిరంతరం నీరు లభించేలా చేశారు. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సరుకు రవాణాకు వాహనాలు, మోపెడ్‌లు ఇవ్వడంతోపాటు మార్కెటింగ్, రాయితీ సౌకర్యాలు కల్పించారు. 2023-24 సంవత్సరానికి జిల్లాలో 903 చెరువుల్లో 3.5 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు.

– కూసుమంచి, అక్టోబర్ 5

మధ్య పేజీలో..



కరకగూడెం మండలం అల్లేరుగూడెం గ్రామం నుంచి బర్లగూడెం గ్రామం వరకు బీటీ రహదారి నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న విప్ రేగా కాంతారావు

## గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే ఏజెన్సీ అభివృద్ధి
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కరకగూడెం మండలంలో విస్తృత పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

8వ పేజీలో



మహిళలకు చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

## ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ కానుక

- 'బతుకమ్మ' సారెగా చీరెల పంపిణీ
- మహిళలు సంబురంగా పండుగ జరుపుకోవాలన్నదే కేసీఆర్ ధ్యేయం
- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

8

## సీఎం బ్రేక్ ఫాస్ట్ రెడీ



- నేడు ఖమ్మంలో ప్రారంభించనున్న మంత్రి పువ్వాడ
- ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎమ్మెల్యేల చేత..
- నియోజకవర్గానికో పాఠశాలలో ప్రారంభం



'గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పాఠశాలకు వచ్చే పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండొద్దు. ఆకలితో వచ్చి మధ్యాహ్నం వరకు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు వింటూ అవస్థలు పడొద్దు. ఉదయమే వారి ఆకలి తీర్చేందుకు.. పెరుగుతున్న పిల్లల ఎదుగుదలకు దోహదపడే విధంగా పోషకాహారం అందించాలి' ఇందుకోసం సీఎం కేసీఆర్ 'ముఖ్యమంత్రి అల్పాహారం' పథకానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన పాఠశాలల్లో కార్యక్రమాన్ని శుక్రవారం మంత్రి పువ్వాడ, ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు.

– ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 5

మధ్య పేజీలో..